


# సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com

## నిజామాబాద్
## కామారెడ్డి

శనివారం 4 అక్టోబర్ 2025 4 పేజీలు



# ఘనంగా విజయదశమి వేడుకలు



**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

జిల్లా వ్యాప్తంగా ప్రజలు భక్తి, శ్రద్ధలతో విజయదశమి వేడుకలను ఘనంగా నిర్వహించారు.గ్రామాల్లో, వీధులలో షమీచెట్టుకు పూజలు నిర్వహించి ఒకరినొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమాలకు ప్రజాప్రతినిధులు ముఖ్య అతిథులుగా హాజరై విజయవంతం చేశారు.సాయంత్రం వేళ రావణ సంహారం ప్రధాన ఆకర్షణగా నిలిచింది. ఉరువాడలలో జరిగిన రామలీల కార్యక్రమంలో చిన్నా -పెద్దా అందరూ ఉత్సాహంగా పాల్గొన్నారు.ప్రజలతో నిండిన వేదికలో రాముడి చేత రావణ సంహారం ఘనంగా నిర్వహించగా, ఆకాశాన్ని చీల్చిన పటాకుల వెలుగులు వేడుకలకు మరింత అందాన్ని చేకూర్చాయి.





(వివరాలు లోపలి పేజీల్లో)







## అహింసా శాంతి మార్గం ద్వారానే సమాజంలో సమస్యల పరిష్కారం

### - జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

మహాత్మా గాంధీ చూపిన అహింసా, శాంతి మార్గం ద్వారానే సమాజం లో ఉన్న సమస్యలు, విభేదాలు, వత్తిడులను అధిగమించొచ్చని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ తెలిపారు. గురువారం మార్కెట్ యార్డ్ గంజిలో గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం తీసుకువచ్చిన మహాత్మా గాంధీ కేవలం స్వాతంత్ర్య సమర యోధుడు మాత్రమే కాక, అహింసా సిద్ధాంత (మిగతా 2లో)





## కామారెడ్డి పట్టణంలో కత్తిపోట్ల కలకలం

### - అప్రమత్తమైన పోలీసులు

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కామారెడ్డి పట్టణంలో గురువారం అర్ధరాత్రి కత్తిపోట్లు కలకలం రేపాయి. కామారెడ్డి పట్టణంలో జిల్లా కేంద్రంలో పాత బస్టాండ్ ఏరియాలో కత్తిపోట్ల ఘటన చోటుచేసుకుంది.పాత బస్టాండ్ ప్రాంతంలో దుర్గా నవరాత్రి ఉత్సవాల సందర్భంగా గురువారం అమ్మవారికి ఆఖరి రోజు కావడంతో అందులో దసరా పండుగ ఉండడంతో పలుచోట దాండియాలు ఆడారు. దాండియా వద్ద ఆటలాడుతున్న రెండు గ్రూపుల మధ్య చిలికి చిలికి ఘర్షణ చోటు చేసుకున్నట్టుగా తెలుస్తుంది. ఈ క్రమంలో రెండు గ్రూపులకు చెందిన యువకులు (మిగతా 2లో)

## స్థానిక ఎన్నికల్లో ప్రతి ఒక్కరు కష్టపడి పని చేయాలి

### - ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి ఒక్కరు కష్టపడి పనిచేయాలని కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి అన్నారు. జిల్లా బిజెపి కార్యాలయంలో శుక్రవారం స్థానిక ఎన్నికల సన్నాహక సమావేశంలో జిల్లా అధ్యక్షులు నీలం చిన్న రాజుల ఆధ్వర్యంలో నాలుగు అసెంబ్లీ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కామా రెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ ఏళ్ల తరబడి పార్టీకి సేవ చేస్తున్న కార్యకర్తలు ప్రజాప్రతినిధులు అయ్యే అవకాశం స్థానిక సంస్థల ఎన్నికల్లో ఉంటుందని ఆయన అన్నారు. అవకాశం వున్న ప్రతి బిజెపి కార్యకర్త స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయాలని సూచించారు. ఒకవేళ రిజర్వేషన్ కారణంగా పోటీ చేసే అవకాశం లేనివారు గెలిపించే బాధ్యత తీసుకోవాలని (మిగతా 2లో)



# క్షత్రియుల కోసం కోర్టులో ఉచితంగా వాదిస్తా..

## - ప్రకటించిన ప్రముఖ న్యాయవాది గటడి ఆనంద్

**సూర్య, ఆర్మూర్ ప్రతినిధి**



ఆర్మూర్ ప్రాంతంలోని క్షత్రియ కులస్తులకు కోర్టులలో ఉచితంగా సేవలు అందిస్తానని ప్రముఖ న్యాయవాది, ఆర్టిఐ జిల్లా కన్వీనర్ గటడి ఆనంద్ ప్రకటించారు. పట్టణంలోని కింది బజార్ లో గల లక్ష్మీనారాయణ మందిరంలో దేవి ఉత్సవాల సందర్భంగా శు భాకాంక్షలు తెలుపుతూ స్పష్టం చేశారు. క్షత్రియ కులస్తులకు ఎటువంటి కేసులైన ఉచితంగా వాదిస్తానని తెలిపారు. గత నాలుగు సంవత్సరాల నుండి ఉచితంగా నోటరీ సేవలు అందిస్తున్నారని అన్నారు. అలాగే దసరా సందర్భంగా క్షత్రియలకు ఉచిత సేవలు అందిస్తానని చెప్పారు. క్షత్రియులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో క్షత్రియ సమాజ్ అధ్యక్షుడు రెడ్డి ప్రకాష్, కార్యదర్శి బారడ్ గంగ మోహన్, ఉపాధ్యక్షుడు జెస్సీ ఆనంద్, యువజన అధ్యక్షుడు సంతోష్, పడాల్ గణేష్, కాందేశ్ శ్రీనివాస్, బొబిడే కిషన్, మాణిక్ ప్రవీణ్, డి శ్రీనివాస్ జయరాం నందు, బారడ్ బాలాజీ, జి శ్రీనివాస్, గుజరాతి మోహన్, సంఘ సభ్యులు, మహిళా సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో దుర్గామాత నిమజ్జన శోభాయాత్ర

**సూర్య బోధన్**



నవరాత్రులు పూజలందుకున్న దుర్గామాత నిమజ్జనోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బోధన్ పట్టణంలో సార్వజనిక్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం నిమజ్జన శోభాయాత్ర జరిగింది. సబ్ కలెక్టర్ వికాస్ మహతో యాత్రను ప్రారంభించారు.

**- నృత్యాలతో సందడి..**

యాత్రలో భాగంగా మహిళలు, యువకులు, చిన్నారులు ఉత్సాహంగా నృత్యాలు చేశారు. మహిళలు మంగళహారతులతో అమ్మవారి ముందు నడిచారు. ఈ సందర్భంగా పోలీసులు పటిష్టమైన భద్రతను ఏర్పాటు చేశారు. శోభాయాత్ర ఆసాంతం పోలీసులు నిఘా నీడలో కొనసాగింది. ఏసీపీ శ్రీనివాస్, సీఐ వెంకట్ నారాయణ వంద మంది సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు. సీసీ కెమెరాల ద్వారా ఎప్పటికప్పుడు శోభాయాత్రను పోలీసులు పర్యవేక్షించారు.

## స్వయంసేవక్ సంఘ్ ఉత్సవ కార్యక్రమం

**సూర్య వేల్పూర్**

వేల్పూర్ మండలం పడగల్ గ్రామంలో గురడి రెడ్డి సంఘంలో రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ పడగల శాఖ ఆధ్వర్యంలో ఉత్సవాలను నిర్వహించారు. రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ఏర్పడి విజయదశమి నాటికి 100 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఇట్టి కార్యక్రమాలను నిర్వహించారు . దీని కి తెలంగాణ ప్రాంత గ్రామ వికాస్ సహ్ సంయోజక్ వేంపల్లి ప్రతాప్ హాజరయ్యారు.ఆర్ఎస్ఎస్ సంఘటిత భారతదేశ నిర్మాణంలో నిమగ్నమైన సంఘం అని అన్నారు. డాక్టర్ కేశవరావు బలి రామ్ హెగ్డే వార్ రాష్ట్రీయ స్వయంసేవ సంఘ్ ను ప్రారంభించారని అన్నారు. కార్యక్రమంలో గ్రామంలోని యువకులు ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా విజయదశమి దసరా వేడుకలు

**సూర్య నిజాంసాగర్**



జుక్కల్ నియోజకవర్గం లోని అన్ని గ్రామాల్లో విజయ దశమి దసరా వేడుకలను ప్రజలు గురువారం ఘనంగా జరుపుకున్నారు. నూతన వస్త్రాలు ధరించిన ప్రజలు సాయంత్రం పాలపెట్టను చూసిన అనంతరం జంబి చెట్టు వద్దకు వెళ్లి ప్రత్యేక పూజలు చేశారు. జమ్మి చెట్టుకు పూజల చేసిన అనంతరం జమ్మి చెట్టు ఆకులను తీసుకొని గ్రామాల్లోకి వచ్చారు. అనంతరం ప్రజలు ఒకరినొకరు విజయదశమి దసరా శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కులమతాలకు అతీతంగా దసరా వేడుకలను జరుపుకున్నారు. శుక్రవారం జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు కు పిట్లం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మనోజ్ కుమార్, నిజాంసాగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లికార్జున్, పిట్లం మండల సీనియర్ నాయకులు అడ్వకేట్ రా%శీ% రెడ్డి, గుర్రం శ్రీనివాస్, సీనియర్ జర్నలిస్ట్ వెంకన్న, లతోపాటు నియోజకవర్గంలోని మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, యూత్ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, సీనియర్ నాయకులు నియోజకవర్గంలోని అన్ని గ్రామాల నాయకులు కార్యకర్తలు కలిసి దసరా శుభాకాంక్షలు తెలిపారు. నారాయణఖేడ్ లో జహీరాబాద్ పార్లమెంటు సభ్యులు సురేష్ కుమార్ షేట్కార్ కు నిజాంసాగర్ మండలం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు జయ ప్రదీప్, రాష్ట్ర ఓబీసీ సెల్ కన్వీనర్ రామలింగం, కరణం శ్రీనివాస్, శేఖర్, గౌస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి దసరా శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో విజయదశమి దసరా వేడుకలు ప్రశాంతంగా ముగిశాయి.

## పోచారం ప్రాజెక్టు నదిలో చేపల వేటకు వెళ్లి వ్యక్తి గలంతు

**- మృతదేహం కోసం గాలింపు చర్యలు.**

**సూర్య, నాగిరెడ్డి పేట్**



మండలంలోని పోచారం ప్రాజెక్టు నదిలో పడి వ్యక్తి గల్లంతయిన ఘటన నాగిరెడ్డిపేట్ మండలంలోని శనివారం చోటు చేసుకుంది. స్థానిక ఎస్సై భార్గవ్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం.. రాజంపేట మండలంలోని సిద్దాపూర్ గ్రామానికి చెందిన పచ్చంటి శేఖర్ (32) అనే వ్యక్తి గురువారం తన ఏడు సంవత్సరాల కుమారునితో కలిసి పోచారం ప్రాజెక్టు సమీపంలోని మంజీరా నది బ్రిడ్జి ప్రాంతానికి వచ్చి చేపలు పట్టుతున్న క్రమంలో ప్రమాదవశాత్తు నీట మునిగి గల్లంతయ్యాడు. విషయం తెలుసుకున్న ఎస్సై భార్గవ్ గౌడ్,ఎల్లారెడ్డి సీఐ రాజిరెడ్డి, లు సంఘటన స్థలానికి చేరుకుని పచ్చంటి శేఖర్, ఆచూకీ కోసం పోచారం ప్రాజెక్టు నదిలో పలుచోట్ల అగ్నిమాపక సిబ్బందితో గాలింపు చర్యలు చేపట్టారు. 24 గంటలు గడిచిన గల్లంతయిన వ్యక్తి ఆచూకీ లభించలేదన్నారు.

## ఘనంగా దుర్గామాత నిమజ్జనం

**సూర్య, నాగిరెడ్డి పేట్**



శరన్నవరాత్రుల సందర్భంగా తొమ్మిది రోజుల పాటు పూజలందుకున్న దుర్గామాతల విగ్రహాలను శనివారం మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో దుర్గామాతావిగ్రహ నిమజ్జనోత్సవాలను భక్తులు ఘనంగా జరుపుకున్నారు. దుర్గాదేవిని మండల కేంద్రంలోని పలు వీధుల గుండా శోభా యాత్ర నిర్వహించారు.మహిళలు,యువతులు నృత్యాలు చేశారు. మహిళలు మంగళ హరతులతో ఆమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం చెరువులో నిమజ్జనం చేశారు.శోభయాత్రలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## మాజీ జడ్పీ చైర్మన్ రాజుకు దసరా శుభాకాంక్షలు తెలిపిన బి ఆర్ ఎస్ శ్రేణులు

**సూర్య నిజాంసాగర్**



ఉమ్మడి నిజామాబాద్ జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ దఫెదర్ రాజు, కామారెడ్డి జిల్లా పరిషత్ మాజీ చైర్ పర్సన్ దఫెధార్ శోభ లను ఆయన స్వగృహం మహమ్మద్ నగర్ లొ కలిసిన విఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు వారికి శుక్రవారం విజయదశమి దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఉమ్మడి నిజాంసాగర్ మండల ఎంపీపీ పట్లోళ్ల జ్యోతి దుర్గారెడ్డి, గంగారెడ్డి, సాధుల సత్యనారాయణ, గున్కుల్ సొసైటీ చైర్మన్ వాజిద్ అలీ, సంగమేశ్వర్ గౌడ్, రామా గౌడ్, లతోపాటు ఉమ్మడి నిజాంసారు మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకు దసరా శుభాకాంక్షలు తెలిపిన మల్లికార్జున్

**సూర్య నిజాంసాగర్**



నిజాంసాగర్ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావును జుక్కల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కలిసి విజయదశమి దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు పిట్లం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మనోజ్ కుమార్, పిట్లం వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు రాజారాం, వెంకట్రాంరెడ్డి, మాజీ ఉపసర్పంచ్ బొజ్జ అంజయ్య, సీనియర్ జర్నలిస్ట్ రాములు, రాము రాథోడ్, అనీస్, లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

## కామారెడ్డి పట్టణంలో కత్తిపోట్ల కలకలం

(మొదటి పేజి తరువాయి)

మద్యం మత్తులో ఒకరిపై ఒకరు పరస్పర దాడి చేసుకోవడం జరిగింది కొందరు యువకులు వెంట తెచ్చుకున్నటువంటి కత్తులతో దాడికిపల పాల్పడడం తో ఉద్రిక్తత చోటుచేసుకుంది. దాడిలో గాయపడ్డ ఐదుగురు యువకులు మేడా,పొట్ట, వీపు భాగాలలో తీవ్ర గాయాలు అయినట్లు తెలుస్తుంది. గాయపడ్డ వారిని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. క్షతగాత్రులు రాహుల్,మణిరాజ్, మణికంఠ,, కిరణ్,బాలాజీలు ఉన్నట్లు గుర్తించారు.ప్రభుత్వ ఆసుపత్రి ఎదుట మళ్లీ ఇరువర్గాల మధ్య ఘర్షణ చెలరేగడంతో పోలీసులు జోక్యం చేసుకొని చేదరగొట్టారు. ఈ విషయమై పోలీసులు వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిసింది. ఈ విషయమై జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర ఆరా తీశారు. ఘర్షణకు భాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

## అహింసా శాంతి మార్గం ద్వారానే సమాజంలో సమస్యల పరిష్కారం

(మొదటి పేజి తరువాయి)

పితామహుడని, ఆయన ఆశయాలు ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకమని అన్నారు. ప్రజల్లో శాంతి, సౌభ్రాతృత్వం నెలకొల్పడంలో ఆయన చూపిన మార్గం ఎంతో ప్రాధాన్యత కలిగి ఉన్నాయని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విక్టర్ తహసిల్దార్ జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికల్లో ప్రతి ఒక్కరు కష్టపడి పని చేయాలి

(మొదటి పేజి తరువాయి)

ఆయన స్పష్టం చేశారు. బిజెపి కార్యకర్తలు ఇప్పటినుంచే ప్రజల్లో ఉంటూ కేంద్ర ప్రభుత్వ పథకాలు బిజెపి సిద్ధాంతాలు పూర్తిస్థాయిలో ప్రజలకు వివరించాలని సూచించారు. నరేంద్ర మోడీ సుపరిపాలనను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండి బిజెపి బలపరిచినటువంటి అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలని అన్నారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యేతో పాటు జిల్లా బిజెపి అధ్యక్షులు నీలం జనరాజులు అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్ కుంట లక్ష్మారెడ్డి పట్టణ అధ్యక్షులు జిల్లా ప్రధాన కార్యదర్శి నరేందర్ రెడ్డి తో పాటు బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## చైల్డ్ కేర్ ఇన్స్టిట్యూషన్ నుండి ఇద్దరు విద్యార్థుల మిస్సింగ్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



ఈనెల 2 న రాత్రి 8:45 నిమిషాలకు భవానిపేట్ గ్రామ శివారులో ఉన్న చైల్డ్ కేర్ ఇన్స్టిట్యూషన్ నుంచి ఇద్దరు బాలురలు కనిపించకుండా పోయినారని చైల్డ్ కేర్ ఇన్స్టిట్యూషన్ పర్సనల్ ఇంచార్జ్ బుఖ్య శోభన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేస్ నమోదు చేసి విచారణ ప్రారంభించినట్లు మాచారెడ్డి ఎస్ఐ తెలిపారు. అట్టి మిస్సయిన బాలురల పేర్లు. మహమ్మద్ రఫీs/o సలీం,(12 ) కట్ట దేవదాస్s/o రమేష్, (13 )ఇట్టి మిస్ అయిన విద్యార్థుల ఆచూకీ ఎవరికైనా తెలిసినట్లయితే ఈ క్రింది నెంబర్లకు తెలుపగలరు. ఎస్ఐ మాచారెడ్డి 8712686151 ఫోన్ నెంబర్ కు సమాచారం అందించగలరని ఒక ప్రకటనలో ఎస్సై తెలిపారు. మిస్సయిన బాలుర కొరకు ప్రత్యేక పోలీసు బృందాలు తనిఖీ చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన బీఆర్ఎస్ నాయకులు

**- ఎన్నికల వేళ బీఆర్ఎస్ పార్టీకి బిగ్ షాక్**

**సూర్య, నాగిరెడ్డిపేట్**

ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు సమక్షంలో శుక్రవారం నాగిరెడ్డిపేట్ మండల బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. మండలంలోని మాసానిపల్లి మాజీ సర్పంచ్ శ్రీనివాస్, లింగంపల్లి మాజీ సర్పంచ్ స్వర్గీయ మణెమ్మ కుమారుడు నిరుడి రాజు, మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకుడు ఆత్మకూర్ బాబు, లు బిఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు పార్టీ కండువా కప్పి సాధారణంగా పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శ్రీధర్ గౌడ్, తాండూర్ సొసైటీ చైర్మన్ గంగారెడ్డి, నాయకులు బాల్ రెడ్డి, విక్రాంత్ రెడ్డి, ధనంజయ్, బండ బాబు, భాస్కర్ రెడ్డి,మధు, రవి, తదితరులు పాల్గొన్నారు.



# డ్రగ్స్, చెడు వ్యసనాలకు దూరముగా ఉండేందుకు యువత కోసం క్రికెట్ టోర్నమెంట్

## - మొగుపాల్ పోలీస్ స్టేషన్ వారి సరికొత్త ఆలోచన - యువత సన్మార్గంలో నడిచినప్పుడు దేశ భవిష్యత్తు బాగుండేది

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

నిజామాబాద్ డివిజన్ పరిధిలోని మొగుపాల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రెసిడెంట్ పాఠశాల మైదానం యందు 13 గ్రామాల నుండి 13 టీంలను ఏర్పాటు చేసి " కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమంలో " భాగంగా యువత డ్రగ్స్ మరియు చెడు వ్యసనాలకు దూరముగా ఉండేందుకు యువత కోసం క్రికెట్ టోర్నమెంట్ కార్యక్రమాన్ని మొగుపాల్ పోలీస్ వారి ఆధ్వర్యంలో గత నాలుగు రోజుల నుండి క్రికెట్ టోర్నమెంట్ ని నిర్వహించడం జరిగింది. ఇట్టి క్రికెట్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమంలో నిజామాబాద్ పోలీస్ కమిషనర్ శ్రీ పి. సాయి చైతన్య హాజరు కావడం జరిగింది.క్రికెట్ టోర్నమెంట్ ముగింపు






కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ క్రికెట్ మ్యాచ్ ను ప్రారంభించడం జరిగింది. అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రియమైన యువకులకు మీరందరూ ఈ క్రికెట్ టోర్నమెంట్‌లో ఉత్సాహంగా పాల్గొని, ఆటలో స్ఫూర్తిని చూపినందుకు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఇది కేవలం ఒక ఆట మాత్రమే కాదు, మిమ్మల్ని నైతికంగా, శారీరకంగా, మానసికంగా బలంగా తీర్చిదిద్దే ఒక మంచి సాధనంగా కూడా భావించాలి.ఈ రోజు మన సమాజంలో యువత పెద్ద ఎత్తున మత్తుపదార్థాల వైపు ఆకర్షితమవుతోంది. ఇది ఒక ప్రమాదకరమైన మార్గం. ఒక్కసారైనా ఆ వ్యసనాల్లోకి అడుగుపెడితే , జీవితాన్ని పూర్తిగా నాశనం చేసుకునే ప్రమాదం ఉంది. యువత దేశ భవిష్యత్తు, మీరు ఆరోగ్యంగా ఉంటూ , మంచి ఆశయాలతో, పట్టుదలతో ముందుకు సాగాలని, ఇలాంటి క్రీడా కార్యక్రమాలు మీకు సానుకూలమైన దారిలో దిశానిర్దేశం చేస్తాయి. మిమ్మల్ని వ్యసనాల నుంచి దూరంగా ఉంచి, సహజీవనాన్ని, క్రమశిక్షణను, మానవతను నేర్పుతాయి.మన బాధ్యతలు మనమే గుర్తించాలి. మంచి స్నేహితులను , మంచి అలవాట్లను ఎంచుకోవాలి. మీరు చేసిన ప్రతి మంచి పని , మీ కుటుంబాన్ని , సమాజాన్ని గర్వపడేలా చేస్తుంది.అనంతరం క్రీడాకారులకు బహుమతులు పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా ప్రధానం చేయడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో నిజామాబాద్ ఏసిపి రాజా వెంకటరెడ్డి , సౌత్ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎన్. సురేష్ కుమార్ , మొగుపాల్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ జెడ్. సుస్మిత మరియు 13 క్రికెట్ జట్ల యువత మరియు పోలీస్ స్టేషన్ సిబ్బంది గ్రామ ప్రజలు తదితరులు పాల్గొనడం జరిగింది.

## సమాచార హక్కు చట్ట పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ156 వా జయంతి

**సూర్య కామారెడ్డి టౌన్**



గురువారం రోజున కామారెడ్డి పట్టణంలోని గాంధీ గంజ్ ఆవరణలో గల మహాత్మా గాంధీ విగ్రహానికి పూలదండతో సత్కరించడం జరిగినది. ఈ సందర్భంగా రవికుమార్ అనే వికలాంగునికి పూలమాలతో సత్కరించి వికలాంగులకు సమాచార హక్కు చట్ట పరిరక్షణ కమిటీ ఎల్లవేళలా సహాయ పడుతుందని ఈ సందర్భంగా రాష్ట్ర డైరెక్టర్ ఎంఏ సలీం తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా సహా చట్ట పరిరక్షణ కమిటీ అధ్యక్షులు శివపూజ లిబ్బయ్య,జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం వి భాస్కర్, జోనల్ అధ్యక్షులు సిర్నాపల్లి ప్రదీప్ కుమార్, జోనల్ న్యాయ సలహాదారులు ఇక శ్రీనివాసరావు మరియు మాన హక్కుల సహాయ సంఘం జిల్లా అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, రాజేశ్వర్,అనిల్ కుమార్, అన్వర్ గౌరీ తదితరులు 156 వా గాంధీ జయంతి వేడుకల్లో పాల్గొని సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భముగా ఇక శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రపంచమంతా అహింస ముందుకు సాగాలని హింస ఏ ఆయుధంగా పోరాటాలు చేయాలని మాత్మ గాంధీ లాంటివాళ్ళు కోరగా,కాని భారత దేశంలోనే కాక వివిధ దేశాలలో ప్రజలు హత్యలు అత్యాచారాలు నేరాలు స్కాములు మొదలైన వాటితో ముందుకు సాగుతున్నారు. ఐక్యరాజ్యసమితి మహాత్మా గాంధీ జయంతిని సందర్భంగా ఈరోజును ఇంటర్నేషనల్ నాన్ వైలెన్స్ డేగా ప్రకటించి గుర్తించింది కనుక ప్రజలు అహింసతో ముందు సాగుతూ న్యాయాన్ని గెలిపించడానికి ప్రయత్నించాలని కోరారు.

## బసవ లక్ష్మి నర్సయ్య కలిసి దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపిన బీజేపీ నాయకులు

**సూర్య ఇందూర్**



మోర్చా బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బసవ లక్ష్మి నర్సయ్య ను గురువారం వారి నివాసంలో పూల బొకే అందజేసి శాలువాతో సత్కరించి దసరా పండుగ శుభాకాంక్షలు తెలుపుతూ ఇలాంటి పండుగ లు మరి ఎన్నో జరుపుకోవాలని తెలిపిన బీజేపీ రాష్ట్ర నాయకులు ఎస్పీ పవర్ ఎక్స్ బీజేపీ ఐటీ,ఎస్ఎం స్టేట్ టీమ్ మరియు ఆసిఫాబాద్ జిల్లా ఇంచార్జ్,శిల శ్రీనివాస్ ఓబీసీ సెన్సార్ బోర్డు మెంబర్,మీ సేవ శ్రీనివాస్ వినాయక్ నగర్ జిఎస్ శ్రీమర్ల నరేష్ బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకు దసరా శుభాకాంక్షలు తెలిపిన నాయకులు

**సూర్య వేల్పూర్**



వేల్పూర్ మండల కేంద్రంలోని విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి కి పలువురు నాయకులు కార్యకర్తలు టిఆర్ఎస్ నాయకులు వేముల ప్రశాంత్ రెడ్డికి విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన వచ్చిన కార్యకర్తలను ఆలింగనం చేసుకొని శుభాకాంక్షలు తెలియజేశారు. ఒక్కొక్కరి కుటుంబాల యోగ క్షేమాలు తెలుసుకున్నారు. అంక్సాపూర్ గ్రామం నుండి రైతు నాయకులు మిట్టపల్లి మహిపాల్, మాజీ సర్పంచ్ ఎడ్ల రాజేశ్వర్ రెడ్డి, బి ఆర్ ఎస్ నాయకులు తదితరులు వెళ్లారు. అదేవిధంగా నియోజకవర్గం నుండి పెద్ద ఎత్తున ప్రశాంత్ రెడ్డి ఇంటికి వెళ్లి ఎమ్మెల్యే ను శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే ఎమ్మెల్యే సోదరుడు అజయ్ రెడ్డి కి కూడా శుభాకాంక్షలు తెలియజేస్తూ విజయదశమి ఉత్సవాలను ఘనంగా జరుపుకున్నారు.

## లడ్డును దక్కించుకున్న బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు క్రాంతి

**సూర్య లింగంపేట్**



దుర్గామాత లడ్డును వేలంపాటలో శుక్రవారం బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు బొల్లారం క్రాంతి కుమార్,సాయన్న దక్కించుకున్నారు. లింగంపేట మండల కేంద్రంలోని పెద్దమ్మ ఆలయం వద్ద ఏర్పాటు చేసిన దుర్గామాత మండపం వద్ద లడ్డు వేలంపాట నిర్వహించారు.వేలం పాటలో లింగంపేట్ మండల కేంద్రానికి చెందిన బొల్లారం క్రాంతి 16,100 రూపాయలకు లడ్డును వేలం పాటలో దక్కించుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దుర్గామాత వద్ద ఉన్న లడ్డును వేలం పాటలో నాకు దక్కడం అదృష్టంగా భావిస్తున్నానని సంతోషం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో దుర్గామాత మాల,కంకణ దారులున్నారు.

## జమ్మి చెట్టుకు ప్రత్యేక పూజలు చేసిన మాజీ ఎమ్మెల్యే

**సూర్య- బిక్కనూర్**



విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకొని మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ తన స్వగృహ ఆవరణలో ఉన్న జమ్మి చెట్టుకు ప్రత్యేక పూజలు నిర్వహించి నియోజకవర్గ ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మవారి దయతో ప్రతి ఒక్కరూ సుఖసంతోషాలతో ఉండాలని వేడుకున్నట్లు ఆయన చెప్పారు. అనంతరం పార్టీ నాయకులు, అభిమానులు మాజీ ఎమ్మెల్యే ను కలిసి విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు.

## ఆంధ్ర మారథాన్ లో వేల్పూర్ వాసి కి ఫినిషర్ మెడల్

**సూర్య వేల్పూర్**



అమరావతిలో స్వచ్ఛతాన్ వారి ఆధ్వర్యంలో విజయదశమి రోజున జరిగిన హాఫ్ మారతాన్ లో వేల్పూరు వాసి అయిన గుగ్గిలం అశోక్ ఫినిషర్ మెడల్ సాధించారు. ఆంధ్ర స్వచ్ఛత కార్పొరేష న్ చైర్మన్ పట్టాభిరామ్ కొమ్మారెడ్డి ఆయనకు మెడల్ అందజేశారు. ఈ మారథాన్ లో భారత దేశంలోని అన్ని రాష్ట్రాల నుండి పదివేల మంది రన్నర్ లు పాల్గొన్నారు.

## ఘనంగా దసరా ఉత్సవాలు

**సూర్య వేల్పూర్**



వేల్పూర్ మండలంలోని గ్రామాల్లో దసరా పండుగ ఉత్సవాలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా గ్రామంలో ఉన్న సాంప్రదాయాల ప్రకారం పండుగను నిర్వహించుకొని జమ్మి చెట్టుకు షమీ పూజ నిర్వహించి ఒకరినొకరు ఆలింగనం చేసుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. పిల్లలు యువకులు ఎంతో ఉత్సాహంగా కొత్త బట్టలు ధరించి పండగ కార్యక్ర మాలను నిర్వహించుకున్నారు. విజయదశమి రోజున జమ్మి చెట్టుకు పూజ చేసి తమ యొక్క చేసే ప్రతి పనిలో విజయాలు సాధించాలని కోరుకు న్నారు. ఈ కార్యక్రమాల్లో గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు ఉత్సవ కమిటీ సభ్యులు ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా గాంధీ జయంతి

**సూర్య వేల్పూర్**



వేల్పూర్ మండలంలోని గాంధీ జయంతి ఉత్సవాలను గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అదేవిధంగా ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా దేశానికి స్వతంత్రం తెచ్చి జాతిపితగా పేరుందిన గాంధీజీ యొక్క సేవలను కొనియాడారు. అహింస మార్గమే గాంధీజీ విజయానికి సోపానమని అన్నారు. అలాగే గ్రామాల్లో వైశ్య సంఘం వారు గాంధీజీ చిత్రపటానికి గాంధీజీ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షులు వైశ్య సంఘం వారు వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీకి షాక్.. బిఆర్ఎస్ లో చేరిక

**సూర్య- బిక్కనూర్**



మండలంలో స్థానిక సంస్థల వేల కాంగ్రెస్ పార్టీకి షాక్ తగిలింది. మండలంలోని రామేశ్వర్ పల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు కేతి మధు శుక్రవారం కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ మండల జనరల్ సెక్రటరీ అత్తిలి శ్రీనివాస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కేతి మధు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కాలయాపన చేస్తుందని, బిఆర్ఎస్ పార్టీ తోటి అభివృద్ధి సాధ్యమని పార్టీలో చేరినట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో రామేశ్వర్ పల్లి సొసైటీ చైర్మన్ భూమిరెడ్డి, అంతంపల్లి సొసైటీ చైర్మన్ వెంకట్ రెడ్డి, గ్రామ మాజీ సర్పంచ్ పోతిరెడ్డి, మండల ఎంపీటీసీల ఫోరం మాజీ అధ్యక్షుడు దాయారి సాయి రెడ్డి, పార్టీ నాయకులు తక్కల్ల రవీందర్ రెడ్డి, తునికి వేణు, మండల బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు

## దాయారి నాగర్తి సంఘం ఆధ్వర్యంలో గాజుల సంబురాలు

**సూర్య- బిక్కనూర్**



మండలంలోని తిప్పాపూర్ గ్రామంలో శుక్రవారం దాయారీ నాగర్తి రెడ్డి సంఘము ఆధ్వర్యంలో గాజుల సంబురాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘ మహిళలు తమ తోటి ఆడపడుచులకు గాజులను తొడిగి వారి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా సంఘ సభ్యులు మాట్లాడుతూ దేవి శరన్నవరాత్రి ముగింపు వేడుకల్లో భాగంగా గాజుల సంబురాన్ని గ్రామంలో నిర్వహించడం జరిగిందని, ఇలాంటి సంబరాల వల్ల సంఘ మహిళలందరూ ఒక చోటికి చేరి తమ అనుభూతులను పంచుకునేందుకు, అందరూ ఐకమత్యంగా ఉండేందుకు గాజుల సంబరం ఎంతో ఉపయోగపడుతుందని సంఘ సభ్యులు చెప్పారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# వ్యక్తి నిర్మాణంతోనే దేశ నిర్మాణం సాధ్యం

**-తాడ్వాయి ఖండ శారీరక్ ప్రముఖ్ రాజారాం రంజిత్**

**సూర్య,లింగంపేట్**

వ్యక్తి నిర్మాణంతోనే దేశ నిర్మాణం సాధ్యం అవుతుందని తాడ్వాయి ఖండ శారీరక్ ప్రముఖ్ రాజారాం రంజిత్ అన్నారు.ఆయన గురువారం విజయదశమిని పురస్కరించుకొని లింగంపేట మండలంలోని శెట్పల్లి గ్రామంలో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ ఆధ్వర్యంలో నిర్వహించిన విజయదశమి వేడుకల్లో పాల్గొన్నారు.ఈ సంద ర్భంగా మాట్లాడుతూ ఆర్ఎస్ఎస్ ఎలాంటి కులమత బేధాలు లేకుండా అందర్నీ కలుపుకొని పోతూ ప్రకృతి వైపరీత్యాలు వచ్చినప్పుడు ముం దుండి ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుంద న్నారు.రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ స్థాపించి 100 సంవత్సరాలు పూర్తి చేసుకుం దన్నారు.1925 నాగపూర్ లోని రేషన్ బాగ్ లో



కేవలం అయిదుగురు కార్యకర్తలతో డాక్టర్ కేశవరావు బలిరాం పంత్ ఎడ్గే వార్ సంఘం స్థాపించారని పేర్కొన్నారు.ఆనాడు కేవ లం ఐదుగురితో ప్రారంభమైన శాఖ ఇంతింతై వటుడింతై అన్నట్టుగా నేడు లక్షల మంది కార్యక ర్తలతో ముందుకు సాగుతు సేవా కార్యక్ర మాలు నిర్వహిస్తుందని తెలిపారు. ఎలాంటి కులమత బేధాలు లేకుండా అందరం కలిసికట్టుగా ఉండి మన హిందువుల ఐక్యతను చాటాలన్నారు. మన పిల్లలకి మన హిందూ సంస్కృతి సంప్రదాయాలు తెలియజేస్తూ వివిధ దేశాలు మన దేశాలపై విధిస్తున్న టారీఫ్ లను అధిగమించడానికి మనం తయారుచేసిన వస్తువులను మనమే కొనడం ద్వారా మన దేశం ఆర్థికంగా బలపడుతూ ప్రపం చంలోనే అగ్ర దేశంగా నిలవడానికి అవకాశం ఉంటుం దన్నారు.ఈ కార్యక్రమంలో తాడ్వాయి ఖండ ప్రచార ప్రముఖ్ బందరబోయిన రమేష్ ,శెట్పల్లి ఉప మండల ప్రముఖ తంత్రి వెంకట్, సంజయ్ కృష్ణ,అజయ్ కుమార్,వెంకటపతి రాజు,సురేష్, కిష్టయ్య,మల్లేష్, ఆదిరెడ్డి, సాయిలు,కిషన్, తదితరులు పాల్గొన్నారు.

## మండల రెడ్డి సంక్షేమ సంఘ నూతన కార్యవర్గం ఎన్నిక

**సూర్య- బిక్కనూర్**



మండల రెడ్డి సంక్షేమ సంఘ నూతన కార్యవర్గాన్ని శుక్రవారం మండల కేంద్రంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రెడ్డి సంక్షేమ సంఘ అధ్యక్షుడిగా కుంట లింగారెడ్డి,గౌరవ అధ్యక్షుడిగా నాగన్నగారి నరేందర్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా పెంజర్ల సతీష్ రెడ్డి, మోకాళ్ళ రామ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా మద్ది కృష్ణారెడ్డి, కోశాధికారిగా బాపురెడ్డి, సహాయ కార్యదర్శిగా శ్రీనివాస్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ గా కందడి రమేష్ రెడ్డి, లను సంఘ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నుతన కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ సంఘ అభివృద్ధికి తమ వంతుగా కృషి చేస్తామని వారు చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల రెడ్డి సంక్షేమ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## యువ మిత్ర యువజన సంఘం ఆధ్వర్యంలో అలాయి బాలాయ్

**సూర్య ఇందూర్**




నిజామాబాదు నగరంలోని మాణిక్ భవన్ పాఠశాలలో చదివిన పదవ తరగతి 1988-89 బ్యాచ్ విద్యార్థులు యువమిత్ర యువజన సంఘం ఆధ్వ ర్యంలో శుక్రవారం దసరా అలాయ్ బలాయ్ కార్యక్రమం నిర్వహించారు.శ్రీ నూతన వైశ్య ఉన్నత పాఠశాల (మానిక్‌భవన్)లో జరిగిన ఈ కార్యక్రమం సందర్భంగా బంగారం ఇచ్చిపు చ్చుకొని ఒకరినొకరు ఆలింగనం చేసుకొని దసరా శుభాకాంక్షలు తెలుపు కున్నారు..35 యేళ్ళ క్రితం మానిక్ భవన్ పాఠశాలలో చదివిన తామంతా యువమిత్ర యువజన సంఘంగా ఏర్పడి ప్రతి సంవత్సరం అలాయ్ బలాయ్ కార్యక్రమం నిర్వహించుకుంటామని సంఘం అధ్యక్షుడు యంసాని రవీందర్ ఈ సందర్భంగా చెప్పారు. సంఘం ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఆపద సమయంలో తమతో చదువుకున్న విద్యార్థులకు అండగా నిలుస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో యువమిత్ర యువజన సంఘం ప్రధాన కార్యదర్శి చింతల గంగాదాస్, కోశాధికారి మూడ వెంకటేష్,పీఆర్వో వారణాసి మల్లిఖార్జున్ పాల్గొన్నారు.

## శోభాయమానంగా కొనసాగిన దుర్గమ్మ శోభయాత్రలు

**సూర్య రెంజల్**



మండలంలోని ఆయా గ్రామాలలో శుక్రవారం దేవి శరన్న నవరాత్రులు ముగించుకుని దుర్గమ్మ దేవి శోభాయాత్రలు శోభాయమానంగా కొనసా గాయి. గురువారం రోజున దసరా పర్వదినం పురస్కరించుకొని వేడుకలను ప్రజలు ఘనంగా నిర్వహించుకున్నారు. నవరాత్రులు ముగించడంతో దేవి మాత శోభాయాత్ర ను ప్రధాన వీధుల గుండా భాజా భజంత్రీలు, డీజే, సన్నాయిలా చప్పులు మధ్య భారీ ఎత్తున యువతీ, యువకుల, చిన్నారుల కోలాటాలు నృత్యాలు ఊరేగింపులో చేపట్టారు. ఈ శోభ యాత్రలో ఆయా గ్రామాల గ్రామ దేవాలయ కమిటీ, ప్రతినిధులు, మలదారణ స్వాములు, మహిళలు బస్సులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బాజిరెడ్డి గోవర్ధన్‌కు దసరా శుభాకాంక్షలు తెలిపిన బీఆర్ఎస్ నాయకులు

**సూర్య నస్రుల్లాబాద్**



దసరా పర్వదినం సందర్భంగా ఆర్టీసీ మాజీ చైర్మన్,మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ బాన్సువాడ నియోజకవర్గ ఇన్‌ఛా ర్జి బాజిరెడ్డి గోవర్ధన్ని నసురుల్లాబాద్ మండ లానికి చెందిన పార్టీ నాయకులు, కార్యకర్తలు శుక్రవారం మర్యాద పూర్వక ంగా కలిశారు.ఈ సందర్భంగా నాయకులు దసరా శుభాకాంక్షలు తెలియజేస్తూ,బిఆర్ఎస్ పార్టీ అభివృద్ధి పథంలో ముందుకు సాగేందుకు తమ కృషి కొనసాగుతుందని తెలిపారు. పార్టీ నాయకత్వం మార్గదర్శ కత్వంలో గ్రామాల అభివృద్ధికి, ప్రజా సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉంటామని తెలిపారు.బాజిరెడ్డి గోవర్ధన్ మాట్లాడు తూ, దసరా పర్వదినం చెడు మీద మం చిగెలుపు సంకేతమని, ప్రజల జీవితాల్లో సంతోషం, అభివృద్ధి నిండాలని ఆకాంక్షించారు.గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కోసం బిఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ కృషి చేస్తుందని,ప్రతి నాయకుడు ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేయాలని సూచించారు. కార్యక్రమంలో నసురుల్లాబాద్ మండల పార్టీ నాయకులు నర్సింలు గౌడ్, టేకుర్ల సాయిలు,భూమయ్య ,కార్యకర్తలు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**సూర్య- బిక్కనూర్**



మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ జిల్లా పరిషత్ బాలుర పాఠశాల 2004-2005 పదో తరగతి పూర్వ విద్యార్థులు శుక్రవారం ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాము చదువుకున్న పాఠశాలకు తమవంతుగా ఆర్థిక సహాయ సహకారాలు చేస్తామని చెప్పారు. అనంతరం తమ పూర్వ జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. అనంతరం సహపంక్తి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా దుర్గామాత శోభయాత్ర

**సూర్య,లింగంపేట్**



లింగంపేట్ మండలంలోని వివిధ గ్రామాల్లో మండల కేంద్రంలో దుర్గా మాత శోభాయాత్రను ఘనంగా నిర్వహి ంచారు.గత తొమ్మిది రోజులుగా భక్తిశ్ర ద్ధలతో పూజలందుకున్న దుర్గమాతను శుక్రవారం మాల,కంకణ,దారులు,గ్రామ పెద్దలు యువకులు శోభ యాత్ర ను గ్రామాల్లో ప్రధాన వీధుల గుండా నిర్వహించారు.మండల కేంద్రంలో పెద్దమ్మ ఆలయం వద్ద ఏర్పాటుచేసిన దుర్గామాతను డీజే చప్పులతో శోభా యాత్ర నిర్వహించి స్థానిక పెద్దవాగులో నిమజ్జనం చేశారు.శోభయాత్ర లో మాల,కంకణదారులు,గ్రామ పెద్దలు,యువకులు,పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## దేశ రక్షణ చేయడంతో పాటు రక్తదానం చేయడం అభినందనీయం

**- ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండల కేంద్రానికి చెందిన బాణాల మహేందర్ రెడ్డి బోర్డర్ సెక్యూరిటీ ఫోర్సులో హెడ్ కానిస్టేబుల్ గా 23 సంవత్సరాలుగా విధులను నిర్వహిస్తూ ఆపదలో ఉన్నవా రికి సకాలంలో రక్తాన్ని అందజేస్తూ మానవత్వాన్ని చాటుతున్నాడని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ డాక్టర్ బాలు తెలియజేశారు.దేశ రక్షణ కోసం ఒకవైపు విధులను నిర్వహిస్తూ,తోటి వారి ప్రాణాలను కాపాడాలనే మంచి ఉద్దేశంతో ఐదవ సారి రక్తదానం చేసినందుకు బాణాల మహేందర్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేశారు.గతంలో ఆపదలో ఉన్నవారికి సకాలంలో రక్తాన్ని అందజేసి ప్రాణాలను కాపాడడం జరిగిందని అన్నారు. దేశం కోసం పనిచేస్తూనే మానవత్వాన్ని చాటుతున్నడం అభినందనీయమని అన్నారు. కామారెడ్డి రక్తదాతల సమూహం,ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్,ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీల తరపున అభినందనలు తెలియజేశారు.

## బోరు మోటర్ బిగించినందుకు ఎమ్మెల్యే ఎంపీలకు ధన్యవాదాలు

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డి జిల్లా రామారెడ్డి మండలం పోసానిపేట గ్రామంలో ఎస్సీ కాలనీ కి సంబంధించిన వాటర్ ట్యాంక్ అదనంగా గతంలో ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్ మోహన్ రావు బోర్ ఇవ్వడం జరిగింది దానికి మోటర్ పంప్ సెట్ జహీరాబాద్ ఎంపీ సురేష్ షట్కర్ గారు ఎంపీ నిధులనుండి మంజూరు చేయడం జరిగింది . వీరిద్దరి కి పోసానిపేట్ గ్రామ ప్రజల తరఫున కాంగ్రెస్ పార్టీ తరఫున ధన్యవాదాలు తెలపడం జరుగుతుంది జహీరాబాద్ ఎంపీ సురేష్ షట్కర్ ని మోటార్లు గ్రామానికి రెండు పంప్ సెట్లు మంజూరు ఇప్పించాలని రామారెడ్డి మండల్ మాజీ జెడ్పిటిసి నారెడ్డి మోహన్ రెడ్డి పోసాని పేట్ గ్రామ మాజీ సర్పంచ్ గీరెడ్డి మహేందర్ రెడ్డి అడగడం జరిగింది దానికి అనుగుణంగా రెండు మోటర్ పంప్ సెట్ లు పోసానిపెట్ గ్రామానికి జహీరాబాద్ ఎంపీ నిధుల నుండి మంజూరు చేయడం జరిగింది వారికి కృతజ్ఞతలు తెలపడం జరిగింది.

## ఘనంగా విజయదశమి

**-ఆనందంగా దుర్గా నవరాత్రి సంబరాలు. జరుపుకున్న పట్టణ ప్రజలు**

**సూర్య కామారెడ్డి టౌన్**



కామారెడ్డి పట్టణంలోని ప్రజలు దుర్గాష్ట మి విజయదశమి నవరాత్రి సంబరా లను ఎంతో అట్టహాసంగా గురువారం రోజున ప్రజలందరూ పిల్లాపాపలు కుటుంబాలతో అమ్మవారి మండపా లను ప్రముఖ దేవాలయాలను దర్శించుకుని ప్రత్యేకంగా ఊరు బయట పాలపిట్టను చూసి ఒకరినొకరి అలా చేసుకొని దసరా శుభాకాంక్షలు తెలుపుకొని ఆనందోత్సవాల మధ్యన మునిగితేలారు.. ప్రత్యేకంగా సరస్వతి మహా క్షేత్రంలో దుర్గాష్టమి పూజలు విజయదశమి పురస్కరించుకొని ఘనంగా పూజారులు చేయడమే కాకుండా వాహన పూజను ఎంతో విజయవంతంగా చేసి భక్తులను అమ్మవారి దర్శనార్థం అలంకరించారు ఈ కార్యక్రమంలో ఆలయ నిర్మాత విటల్ గుప్తా, సిద్ధ గౌడ్ నారాయణ రెడ్డి దేవసేన పటేల్ మహేష్ రాములు పూజారులు వినోద్ కుమార్ శర్మ పాండే తదితరుల భక్తులు పాల్గొన్నారు

## శమీ పూజలో పాల్గొన్న మాజీ జడ్పిటిసి

**సూర్య, నాగిరెడ్డి పేట్**



నాగిరెడ్డిపేట మండలంలోని చిన్న ఆత్మకూరు గ్రామంలో విజయదశమి దసరా పండుగ సందర్భంగా ఆనవా యితీ ప్రకారం గురువారం సాయం త్రం జరిగిన ఆయుధ పూజ అనంత రం గ్రామంలోని పోచారం ప్రధాన కాలువ సమీపంలో నిర్వహించిన శమీ పూజ కార్యక్రమంలో నాగి రెడ్డి పేట మండల మాజీ జడ్పిటిసి మనోహర్ రెడ్డి పాల్గొన్నారు. అంతకు ముందు ఉదయం గ్రామంలోని కళాకారులు కోలలతో వేసే జడ కొప్పు ఆటలో పాల్గొన్నారు . గ్రామంలోని ప్రజలు అందరూ కలిసి దసరా ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, ఆటపాటలతో సంతోషంగా జరుపుకోవడం ఎంతో ఆనంద ంగా ఉందని, ప్రజలందరూ సుఖ సంతోషాలతో , ఆయురా రోగ్యాలతో ఉండాలని భగవంతుని ప్రార్థించినట్లు మనోహర్ రెడ్డి అన్నారు. శమీ పూజ కార్యక్రమంలో కులకర్ణి కిషన్ రావు , చంద్రశేఖర్ రావు, మోతే శ్రీనివాస్, సత్యనారాయణ, సందిల మల్లయ్య, మహిపాల్ గ్రామస్తులు పాల్గొన్నారు.